RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 118 పేజీలు - 08 గురువారం 26 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన



**తొలి అక్షరం/వాషింగ్టన్,25:** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచా మని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనిక పరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని మిగతా2లో...

## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

- స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు


2లో

# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

### అపోహలు, వదంతులు నమ్మవద్దు
### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25:** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. మిగతా2లో...

# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

- మరిన్ని నౌకలు భారత్‌కు చేరుకునే అవకాశం
- పశ్చిమాసియా పరిస్థితులపై అఖిలపక్షంలో ప్రభుత్వం వివరణ
- సమస్య ఎదుర్కొనేందుకు ఉమ్మడిగా సాగాలని నిర్ణయం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 25 :** భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్లమెంటు భవనంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఒక గంటా 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మిగతా2లో...

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా..?
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి


2లో

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

- అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం
- స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి


2లో



## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

- ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు..?
- పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25:** ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయ డంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, మిగతా2లో...

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

- 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. మిగతా2లో...


2లో

## ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

- అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు

# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి


2లో

# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝా తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్థవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

రెగ్యులర్‌గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదా దారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25 :** గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు.జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వైరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

**తొలి అక్షరం/జగిత్యాల,మార్చి 25:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షు డు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొ క్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచ నలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సహపాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్



(మొదటి పేజీ తరువాయి)

యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా–ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా–ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్–టు–బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

(మొదటి పేజీ తరువాయి)

కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించి నప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25:** ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడం కోసం అలవిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా సర్కారుపై నిప్పులు చెరిగారు. ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నదని ఆయన గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పేర్కొన్న మేరకు ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి ఇస్తుందని ప్రశ్నించారు. గత వారం రోజులుగా ఆశా వర్కర్లు ధర్నా చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం వారికి రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్‌ను కూడా బంద్ చేశారని విమర్శించారు. దాంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 20 శాతం తగ్గాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వ చర్యలు ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్‌ను ఎప్పటి నుంచి తిరిగి ప్రారంభిస్తారో చెప్పాలని నిలదీశారు.


# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25:** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 25:** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం




**తొలి అక్షరం/అమరావతి,మార్చి 25:** ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 25:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఉప్పాగుల కిరణ్ కుమార్ గౌడ్ కూతురు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరగగా ఇట్టి కార్యక్రమమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం లక్ష్మాపురం సర్పంచ్ పులిపలుపుల సునీత వీరస్వామి జిల్లా నాయకుడు బద్దుల రమేష్ మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి అమీర్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉపసర్పంచులు నీల నరసింహ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు నల్ల సైదులు మారగోని యాదయ్య బజ్జూరి నరసింహ బద్దం గోపాల్ నాలిక నరసింహ కోయగూరి గణేష్ జోగు సత్యనారాయణ పొట్ట కృష్ణ బత్తిని నాగరాజు ఉప్పాగుల అశోక్ తరుణ్ చిత్రకంటి నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది

## చంద్రుగొండలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ బక్కి కవిత- అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ బక్కి కవితఅశోక్ , మాజీ సర్పంచ్ ఎర్ర సాంబయ్య , వార్డు సభ్యులు బోనగిరి సుస్మిత శివ, కొత్తూరు అనిషా నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి సంపత్,ఎర్ర విజేందర్,సంగని మధుకర్, కర్రె రాంరెడ్డి,పున్నం జయపాల్ రెడ్డి, ఛిద్రబోయిన సమ్మయ్య, ఛిద్రబోయిన రాజు, పిట్టల బిక్షపతి,నల్లపు రాజేందర్, బాకీ మహేష్, మాంకాల మధుకర్, బోనగిరి వీరాస్వామి,దొంగరి సూరయ్య, కంకణాల బిక్షపతి, బొమ్మర యాలాద్రి ఊట్ల ప్రవీణ్, రామగిరి నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**- జగ్గు తండ గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం: మండల అధ్యక్షుడు జినుకల రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 25 :** తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ స్పష్టం చేశారు. నర్సింహుల పేట మండలంలోని జగ్గుతండ గ్రామపంచాయతీ పరిధిలో కొత్త తండాలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. పనుల ప్రారంభోత్సవం సందర్భంగా కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జీనుకల రమేష్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తండాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితమై ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, చేసేదే చెబుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ సత్తెమ్మ –శంకర్ నాయక్ మాట్లాడుతూ గత పాలనలో గ్రామాల అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రస్తుతం తండాలు, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, హోలీ నాయక్ వార్డు మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 25:** సమన్వయంతో మునిసిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని,దానికి ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరు కాగా కమిషనర్ వక్కల శ్యాంసుందర్ బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు.ఆదాయ, వ్యయం వివరాలతో పాటు వివిధ పథకాల ద్వారా ఆదాయాన్ని ఆశిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన బడ్జెట్లో ఆదాయం రూ.17.84 కోట్లు కాగా వ్యయం 17.83 కోట్లుగా ఆమోదం తెలిపారు. వివిధ పద్దులపై చర్చించి ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో సభ్యులు అభిప్రాయ పడ్డారు.2026 27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17.84 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్ కు సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... బడ్జెట్ కు అనుగుణంగా నిధులు సమకూర్చుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు.ప్రజలపై భారం పడకుండా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచనలు చేశారు.మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు, వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలన్నారు. తమ వార్డు పరిధిలో ఏం జరుగుతుందనే అంశాలను గమనిస్తూ ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సేవిస్తూ ఎవరైనా తారసపడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు,ప్రతి పనిని నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆమోదం తీసుకొని పనులను ప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని, తద్వారా పట్టణ అభివృద్ధికి తమ భాగస్వామ్యం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ సోమ రజిని,కౌన్సిలర్లు భూసాని జయమ్మ, తూర్పాటి రవి,పేర్ల జంపన్న, మాడుగుల భవానీ లత, అల్లం శ్యామల, కిన్నెర సునీత, ముద్దసాని సురేష్, కర్నే నాగరాజు, ధరావత్ పద్మ, బసన బోయిన ఐలమ్మ,చకిలేల అలివేలు,జాటోతు భద్రునాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ పోరాట యోధుడు ముప్పాల సుబ్బారావుకు ఘన సన్మానం

**బాధితుల పక్షాన నిలిచినందుకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డా. మంగళపల్లి హుస్సేన్ అభినందనలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 25:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు మరియు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ సభ్యులు ముప్పాల సుబ్బారావు ని బుధవారం రాజమండ్రిలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ నేతృత్వంలోని బృందం ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి గౌరవించింది.ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానంద రెడ్డి



హత్య కేసు, కోడికత్తి శ్రీను కేసు, మరియు ఎమ్మెల్సీ అనంతబాబు కేసుల్లో ముప్పాల సుబ్బారావు చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ప్రాణభయాన్ని కూడా లెక్కచేయకుండా, బాధితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా ఆయన సిబిఐ ఎంక్వయిరీ నుంచి సుప్రీంకోర్టు తీర్పుల వరకు నిరంతరం పోరాటం సాగిస్తున్నారని ప్రశంసించారు.నిస్వార్థంగా న్యాయం కోసం పాటుపడుతున్న ముప్పాల సుబ్బారావు సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించాలని, వారికి ప్రభుత్వంలో తగిన గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు దేశగాని అశోక్ గౌడ్, జిల్లా సభ్యులు గూడేలి యాకయ్య, డివిజన్ సభ్యులు శ్రీనివాసు, ఉపేందర్ చారి పాల్గొన్నారు. అలాగే మహిళా హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు ఆంధ్రప్రదేశ్ షేక్ షఫీకా కుమారి, తూర్పుగోదావరి మరియమ్మ, దేవరపల్లి మండలం నువ్వుల కుమారి, మేరీ కుమారి, మరియమ్మ తదితరులు పాల్గొని సుబ్బారావు కి అభినందనలు తెలిపారు.

# పసుపు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం**

**నేడు రాముల వారి కళ్యాణ అక్షతలు కలుపుట**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 25:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శ్రీరామనవమి వేడుకలు ప్రారంభమయ్యాయి అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ పాటిమీద ఉన్న శ్రీ సీతారామ మందిరం వద్ద ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్ర త్రయహ్నిక మహోత్సవాలు లలో భాగంగా బుధవారం ఉదయం ముత్తైదువులచే పసుపు కొట్టే కార్యక్రమం అనంతరం విశ్వక్సేన పూజ కలశ స్థాపన తో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యా యన్నారు.. సాయంత్రం తొర్రూరు సౌందర్యలహరి సమూహము వారిచే సౌందర్యలహరి పారాయణం అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం.నిర్వహించారు. గురువారం ఉదయం స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు కలుపుట మధ్యాహ్న సాయంత్రం పూజ నాతోపాటు వికాసతరంగిణి తొర్రూరు వారిచే విష్ణు సహస్రనామం పారాయణం అనంతరం సుందర సత్సంగ్ వారిచే భజన, భగవద్గీత పారాయణం నిర్వహిస్తున్నామని శు క్రవారం ఉదయం 6 గంటలకు రజకుల పూజ 9 గంటలకు రామ మందిరం నుండి మంగళ వాయిద్యాలతో ఉత్సాభివృద్ధి సమేతంగా బయలుదేరి 10 గంటలకు శివాలయం వద్ద కార్యక్రమం అనంతరం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నా మని అన్నారు. కల్యాణం అనంతరం క్యూ లైన్లో స్వామివారి అక్షితలు ,తీర్థప్రసాద వితరణ సాయంత్రం హోమము పూర్ణాహుతి అనంతరం శ్రీ సీతారామచంద్రమూర్తి పరిపాల సమేతంగా పట్టణ వీధుల్లో శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నామని అన్ని వ్యాపార వర్గాల సోదరులు సభ్యులు భక్తులు అధికంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేస్తూ శ్రీ సీతారామచంద్ర కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చక్రపాణి చలువది సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధార్ ఇతర కమిటీ సభ్యులు మచ్చ లక్ష్మయ్య, గోపారపు చంద్రమౌళి, మాశెట్టి రమేష్ ఇమ్మడి రాంబాబు , రేగూరి శ్రీనివాస్ , శ్రీధర్, బోనగిరి వెంకన్న , చిత్రపు పురుషోత్తం మహిళలు వికాస తరంగిణి అధ్యక్షురాలు కుందూరు గీతారెడ్డి ప్రసూన శోభ, రేణుక , శోభ,మంజుల అనుపమ సౌందర్యలహరి పారాయణ నిర్వాహకురాలు పావని , ఖ్యాతి,పద్మ , సౌమ్య,తదితరులు పాల్గొన్నారు.



# పదవ వార్డులో అంగన్‌వాడి భవన నిర్మాణానికి కృషి చేయాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 25:** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అంగన్వాడి కేంద్రం నిర్వహణకు శాశ్వత అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ చేయించాలని 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ కోరారు. బుధవారం తొర్రూరు మున్సిపాలిటీ లో కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముద్దసాని సురేష్ మాట్లాడుతూ 10వ వార్డులో అంగన్వాడి భవనం లేక కిరాయి భవనంలో సరైన సౌకర్యాలు లేవన్నారు. చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా రోజులగా సొంత భవనం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. భవన నిర్మాణానికి స్థలం లేక భవన నిర్మాణం జరగడం లేదన్నారు. స్పందించి అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ చేసి నిధులు కేటాయించి నిధులు మంజూరు చేయించి భవనం నిర్మించాలని కోరారు. కలెక్టర్ స్పందించి త్వరలోనే స్థల సేకరణ చేసి నిధులు మంజూరు చేసి అంగన్వాడి భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# తొర్రూర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఘన స్వాగతం పలికిన తొర్రూర్ ఆర్డీఓ, తహశీల్దార్, తొర్రూర్ మున్సిపల్ అధికారులు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 25:** తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు,పరిపాలన తీరును పరిశీలించేందుకు విచ్చేసిన కలెక్టర్ కి స్థానిక అధికారులు ఘన స్వాగతం పలికారు.మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ కి తొర్రూర్ ఆర్డీఓ గణేష్ తహశీల్దార్ జి శ్రీనివాస్ ఎంపీడీఓ మరియు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం కార్యాల యంలోని వివిధ విభాగాలను తనిఖీ చేసిన కలెక్టర్ పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రగతి పనులు మరియు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

● మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 25:** సామాజిక సేవ కార్యక్రమాలకు చేయూతనందించాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం అన్నారు. ఇటీవల గ్రామానికి చెందినచిరబోయిన ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ పెద్దలు కిషోర్ రెడ్డి రూ. 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం, గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం రూ. 6 వేల విలువగల ఒక క్వింటా బియ్యం,కొంత మంది గ్రామ పెద్దలు రూ. 9వేల రూపాయలను కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మడిపల్లి గ్రామానికి గ్రామ పెద్దలు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి వారి నానమ్మ తాతయ్య, బాబాయి,తమ్ముడు, రామా సహాయం కంసల్యాదేవి, నారాయణరెడ్డి, అశోక్ రెడ్డి, నితిన్ రెడ్డి జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పేదలకు అండగా నిలవాలన్నారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి


● గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ● మునిపంపుల గ్రామ పంచాయతికి వీధి దీపాల బహుకరించిన సీఐ గంటెపాక చిన్న నర్సింహా



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 25:** మునిపంపుల గ్రామ పంచాయతికి వీధి దీపాల బహుకరణ అభినందనీయం అని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గ్రామ పంచాయతికి గ్రామ వాస్తవ్యులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ (నల్లగొండ )గంటెపాక చిన్న నర్సింహా సహకారంతో పద్దెనిమిది వేల రూపాయలు విలువగల ఎల్ఈడి లైట్లు బహుకరించడం జరిగింది. స్థానిక గ్రామ పంచాయతి కేంద్రంలో సర్పంచ్ పాలకవర్గం చేతులమీదగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాల అవసరాన్ని గుర్తించి బహుకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే సూర్తితో గ్రామ అభివృద్ధికి ఉద్యోగస్తులు, పుర ప్రముఖులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు మేకల రాములు, గంటెపాక శ్రీను గ్రామస్తులు మామిండ్ల కుమార్, ఆకుల శేఖర్, మామిండ్ల నర్సింహా, సిరిసాల కళ్యాణ్, గంగదారి నవీన్, ఎండీ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్సినియర్స్ వాలిడేషన్ యాక్ట్ 25/03/2025ను ఉపసంహారించుకోవాలి

● నెక్కొండ యూనిట్ రిటైర్డ్ ఉద్యోగ సంఘాల ఆర్థిక కార్యదర్శి కస్తూరి శ్రీహరి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి కేంద్ర ప్రభుత్వం లైబ్రలైజేషన్ పెన్షన్ స్కీంకు విరుద్ధంగా 2025 మార్చి 25న తేదీన పెన్షనర్స్ వాలిడేషన్ చట్టాన్ని పార్లమెంటులో బిల్లును ఆమోదింపజేసుకొని, ఉత్తర్వులను జారీ చేసి ఉన్నారు. జనవరి 2026 కంటే ముందు ఉన్న పెన్షనర్స్ కు వివాదాన్ని , హానిని కలుగజేస్తుంది. కొత్త చట్టం వలన కేంద్ర ప్రభుత్వం స్వార్ధ ప్రయోజనం కొరకు ప్రయత్నిస్తుంది. ఇది పెన్షనర్లకు ఇక ముందు పెన్షన్ పెంపు, కానీ కరువు భృతి కానీ, చెల్లించకుండా ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నంలో ఉన్నది. ఇట్టి కుట్రపూరితమైన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని,కేంద్ర రాష్ట్ర, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల ఫెడరేషన్ ఆదేశాను సారం దేశవ్యాప్తంగా తేదీ 25,3, 2025 రోజును నల్లచట్ట దినముగా పరిగణిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నెక్కొండ యూనిట్ పక్షాన నెక్కొండ తహసిల్దార్ ద్వారా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మెమొరండంను పంపనయినది. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన పాటించనైనది . నెక్కొండ యూనిట్ అధ్యక్షులు ఘటిక మల్లయ్య, కార్యదర్శి ఎస్ ఏ మోహినుద్దీన్, ఆర్థిక కార్యదర్శి కస్తూరి శ్రీహరి తదితర కార్యవర్గ సభ్యులు ఎం నరసింహారెడ్డి పి సుభద్ర, ఈదునూరి యాకయ్య,తదితరులు పెంచనేర్లు నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ యువతకు అగ్నివీర్‌లో ఉద్యోగ అవకాశాలు

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గ్రామీణ ప్రాంతా యువతకు సువర్ణ అవకాశం దేశ భద్రతలో భాగస్వామ్యం అవుతూ, మంచి కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే యువతకు అందిస్తున్న అగ్నివీర్ నియామకాలు గొప్ప అవకాశంగా నిలుస్తున్నాయి. ఈ నియామకాల ద్వారా దేశవ్యాప్తంగా 25,000కు పైగా ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల కాగా, ఫిబ్రవరి 13 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 1 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అనంతరం జూన్ 1 నుంచి 15 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు కనీసం 10వ తరగతి లేదా ఇంటర్ విద్యార్హత కలిగి ఉండాలి. వయస్సు




పరిమితి 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి. జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, ట్రేడ్స్‌మన్, నర్సింగ్ అసిస్టెంట్, మహిళా మిలిటరీ పోలీస్ వంటి విభాగాల్లో పోస్టులు అందుబాటులో ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులకు నాలుగేళ్లపాటు సేవ చేసే అవకాశం కల్పించబడుతుంది. ఈ కాలంలో శిక్షణతో పాటు అనుభవం కూడా లభిస్తుంది. సేవ అనంతరం అభ్యర్థులకు సుమారు ₹11.71 లక్షల "సేవా నిధి" అందించబడుతుంది. అదనంగా ₹48 లక్షల జీవిత బీమా, నెలకు ₹30,000 నుంచి ₹40,000 వరకు జీతం లభిస్తుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నియామకాలు యువతకు ఉద్యోగంతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాల అభివృద్ధికి దోహదం చేస్తాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. **– తొలి అక్షరం ప్రత్యేక కథనం.**

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 25:** బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను చెక్ చేశారు. డాక్టర్లు,సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రతిరోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందిస్తున్నారా అని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ డాక్టర్లు మంచిగా చూస్తున్నారా సమయానికి మందులు ఇస్తున్నారా , రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తున్నారా అని ఆరా





తీశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ప్రతిరోజు శుభ్ర పరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శానిటేషన్ కాంట్రాక్టర్ కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది సరిగా విధులకు హాజరు కావడం లేదని, వారి ఏజెన్సీ ని ఎందుకు కాన్సిల్ చేయలేదని అన్నారు. అనంతరం రామన్నపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామాల వారీగా పన్నుల వసూళ్ల పై అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ ఇప్పటివరకు ఎంత మేరకు పన్నులు వసూలు అయ్యాయని, ఇంకా ఎంత వసూలు చేయాల్సి ఉందని ఆరా తీసి ఈ నెలాఖరులోగా నూరు శాతం పన్నులు వసూళ్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ రామన్నపేట లోని నర్సరీని సందర్శించి అక్కడ మొక్కల పెంపకం సంరక్షణను పరిశీలించారు. మొక్కలు పెట్టినవి పెరగకుండా చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటిని నీరు పోసి సంరక్షించాలన్నారు. అట్టి మొక్కలను గ్రామాలలో నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాములు, ఎంపీ ఓ రవూఫ్ అలీ, ఏపీవో వెంకన్న, బిల్ కలెక్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# వృద్ధ తల్లిదండ్రుల విషయంలో ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం...


**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 25:** పిల్లల మీద నూటికి 95 శాతం మంది తల్లిదండ్రులు ఫిర్యాదు చేయరు... అది తల్లిదండ్రుల గొప్పతనం... ప్రభుత్వం ఆలోచన చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తల్లిదండ్రులను వారి సంతానం నిరాదరణకు గురి చేసిన సందర్భాల్లో, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజా ప్రజా ప్రతినిధుల వారి జీతం నుండి కొంత శాతం లేదా నిర్దిష్ట మొత్తం కట్ చేసి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా బిల్లు తీసుకురావడం నిజంగా అభినందనీయమైన విషయం అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా అన్నారు.... ఈ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రుల భద్రతకు తోడ్పడటమే కాకుండా, కుటుంబ బాధ్యతలను గుర్తు చేసే ముఖ్యమైన చర్యగా నిలుస్తుంది... ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము....అయితే వాస్తవ పరిస్థితుల్లో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఫిర్యాదు చేయరు.... అది తల్లిదండ్రుల గొప్పతనం... కుటుంబ పరువు, సంబంధాల మధ్య దూరం పెరగడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల వారు నిశ్శబ్దంగా బాధను భరిస్తూ కంట నీరు పెడుతున్నారు ఇది నిజం...కాబట్టి, తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా చేయకపోయినా, వారి సంతానం జీతం నుండి కొంత మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి... ఇది సాధ్యం కాకపోతే, ప్రభుత్వం స్వయంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి వృద్ధునికి ఆసరా పెన్షన్‌ను అందించే విధానం అమలు చేయాలి... ఇలా చేస్తే కుటుంబాల్లో అనవసరమైన వివాదాలు తగ్గి, రక్త సంబంధాల్లో గౌరవం మరియు ప్రేమ నిలుస్తాయి... ఈ విషయంపై ప్రభుత్వం మరింత సమగ్రంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తు... మా అభిప్రాయాన్ని తెలియపరుస్తున్నాము...

**–రాపోలు నిర్మలా నరసింహా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి సిరిపురం**

# నీర్నంల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

- బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి






**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 25:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో27బ03బ2026 శుక్రవారం రోజున ఉదయం 10:25 గం,,లకి శ్రీ శివరామాంజనేయాలయం లో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవమునకు భక్తులు అందరూ పాల్గొని కల్యాణం వీక్షించి,తీర్థప్రసాదాలు స్వీకరించి తరించగలరు..

# వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 25:** దంతాలపల్లి పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు నేడు కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక ఎస్సై పిల్లల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన డిఎస్పీ కృష్ణ కిషోర్, సిఐ గణేష్ కార్యక్రమాన్ని పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ముఖ్యంగా కంటి చూపు బాగా ఉండటం వలన ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. డ్రైవర్లు నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని చెప్పారు. అలాగే రహదారి నియమాలను తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ప్రయాణికుల సురక్షిత ప్రయాణం కోసం డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు






# స్నేహ ప్రగతిలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

● ప్రధానోపాధ్యాయులు కోడూరి అశోక్ కుమార్





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్నేహప్రగతి ఉన్నత పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులే, ఉపాధ్యాయులైన వేళ "స్వయంపరిపాలన దినోత్సవం " ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్వయం పరిపాల ఈ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉద్దేశించి స్నేహ ప్రగతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే అన్ని లక్షణాలను పాఠశాల దశ నుండే నాలుగు గోడల మధ్య నుండి విద్యార్థి యొక్క మూర్తిమత్వం వికసిస్తుందని విద్యార్థి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో కొనసాగించడం ద్వారా విద్యార్థి యొక్క సామర్థ్యాలను మరియు విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా తోడ్పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు హెచ్ ఎం. ఎం రిషిక. ఉత్తమ టీచర్ గా కె మోక్షిత్. బి. విగ్నేష్. వ్యవహారించారు. ఇట్టి కార్యక్రమం నందు పాఠశాల కరెస్పాండంట్. కె అశోక్ కుమార్, ప్రిన్సిపాల్. శ్రీమతి కె సంధ్యా రాణి టీచర్. శ్రీమతి వేమలత. నస్రీన్. దివ్యశ్రీ. ప్రవళిక. గౌతమి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

● నిర్వహించిన చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత- -అశోక్.



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి కుమారుడు అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ సర్పంచ్ బక్కి కవిత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ వార్డ్ సభ్యులు బోనగిరి సుస్మిత, శివ కొత్తూరు అనూష, నవీన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, ఎం, శ్రీధర్ వర్మ , నాయకులు సంఘని మధుకర్ దాసరి సంపత్ ఎర్ర విజేందర్, కర్ర రామ్ రెడ్డి పున్నం జైపాల్ రెడ్డి చిద్రబోయిన సమ్మయ్య,చిద్రబోయిన రాజు పిట్టల బిక్షపతి,నల్లపు రాజేందర్ బాకీ మహేష్ మంకాల మధుకర్,బోనగిరి వీరస్వామి దొంగరి సూరయ్య,కంకణాల బిక్షపతి బొమ్మెర యాలాద్రి పుట్ల ప్రవీణ్, రామగిరి నరేష్ రేవంత్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# ఇచ్చిన మాట నెరవేర్చుకున్న నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామంలో సూర్యా థియేటర్ దగ్గర గల బీసీ కాలనీవాసులకు రోడ్డు సదుపాయం సరిగ్గా ఉండే కాదు,గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం చేసిన మాట ప్రకారం సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. ప్రజాపాలన ప్రగతి పర్యవేక్షణలో భాగంగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీలో ఉన్న పరిశుద్ధ పనులను మరియు ప్రగతిశీల కార్యక్రమాలను కొనసాగిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడం జరుగుతుంది.

# ముఖ్య మంత్రి సహాయం నిది చెక్కు అందచేసిన నెక్కొండ పట్టుణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 25:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ నందమూరి నగర్ కాలనీ వాస్తవ్యులు మాసాని శారదా వైఫ్ ఆఫ్ సుదర్శన్ కి ముఖ్య మంత్రి సహాయం నిది నుండి 20వేల,రూపాయల చెక్కు ని అందచేసిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ లబ్ధిదారులు మాట్లాడుతు : మాకు ప్రైవేట్ హాస్పిటల్ లో డబ్బులు వెచ్చించి నిరాశ చెంద కుండా ఆపద సమయం లో ఆదుకున్న ప్రజా ప్రభుత్వం కీ ఎమ్మెల్యే మాధవరెడ్డి కి టీపీసీసీ సభ్యులు రంజిత్ అన్న కి నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదములు. వారి వెంట సురేష్ కృష్ణ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులు.... సందడిగా స్వయం పరిపాలన దినోత్సవం



**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 25 :**మండలంలోని పడమటి గూడెం ఎం పి యు పి ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. స్కూల్ హెచ్ఎం నందిత, ఎం ఈ ఓ సానియా, డి ఈ ఓ సాత్విక్ తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా ఉన్నత విద్యా వంతులు కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నట్టే శేఖర్, మురళీధర్, తిరుపతయ్య, వెంకన్న పాల్గొన్నారు

# గ్రామస్తుల ఆరోగ్యమే మా ధ్యేయం: గ్రామంలో గుడుంబా, సారా, గుట్కా అమ్మకాలపై పూర్తి నిషేధం

● సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్



**తొలి అక్షరం/పెద్ద వంగర మార్చి 25::** గ్రామస్తుల ఆరోగ్యం మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మన గ్రామంలో గుడుంబా, సారా, సిగరెట్, అంబర్ మరియు గుట్కా వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది.గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి (సెక్రెటరీ) పాల్గొని ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోతున్నాయి. గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాము. ఇకపై గ్రామంలో వీటి అమ్మకాలు చేపట్టినా లేదా బహిరంగంగా వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించి గ్రామంలో నిషేధిత వస్తువుల విక్రయాలు చేపట్టినా లేదా వినియోగించినా వారికి పంచాయతీ నిబంధనల ప్రకారం భారీ జరిమానా విధించబడుతుంది. అలాగే పదేపదే నిబంధనలు అతిక్రమించే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకునేలా కార్యదర్శి మరియు పాలకవర్గం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. గ్రామంలోని యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, వారి భవిష్యత్తును కాపాడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. పాఠశాలలు, విద్యాసంస్థల సమీపంలో ఈ పదార్థాల విక్రయంపై ప్రత్యేక నిఘా ఉంటుంది అని, మద్యం, గుట్కా వంటి వ్యసనాల వల్ల గ్రామంలోని అనేక కుటుంబాల్లో గృహహింస పెరుగుతోంది. ఈ నిర్ణయం వల్ల మహిళలకు, పిల్లలకు భద్రత చేకూరుతుంది కాబట్టి గ్రామంలో నిషేధిత వస్తువుల అమ్మకాలను పర్యవేక్షించడానికి వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కూడిన ఒక 'నిఘా కమిటీ'ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరైనా రహస్యంగా విక్రయిస్తే గ్రామస్తులు వెంటనే పంచాయతీకి సమాచారం అందించవచ్చు. గ్రామాన్ని 'వ్యసన రహిత గ్రామంగా' తీర్చిదిద్ది, ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడమే మా లక్ష్యం అని, ఈ మహత్తర కార్యంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ పరిధిలో నిషేధిత ఉత్పత్తుల నియంత్రణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# స్వయం ఉపాధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు: టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం /కొడకండ్ల మార్చి 25 :** యువత కేవలం ఉద్యోగాల కోసమే ఎదురుచూడకుండా, స్వయం ఉపాధి రంగంలో రాణించి ఆర్థికంగా స్థిరపడాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మొబైల్ షాప్ను ఆమె రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా యజమానిని అభినందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి నూతన వ్యాపార సంస్థలు రావడం వల్ల స్థానిక ప్రజలకు సేవలు అందుబాటులోకి రావడమే కాకుండా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక కాలంలో మొబైల్ రంగం కీలకమని, యువత ఇటువంటి వినూత్న వ్యాపార ఆలోచనలతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. కష్టపడే తత్వం ఉన్న ప్రతి యువకుడికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వినాయక మొబైల్ షాప్ వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# భక్తి మనసుకు బలం, సమాజానికి ఐక్యత

● కేశంపేటలో శ్రీ సీత రామాంజనేయ దేవాలయ

ధ్వజస్తంభ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి25:** కేశంపేట మండలకేంద్రంలోని శ్రీ సీత రామాంజనేయ దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, యాదగిరి రావు, నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు జమాల్ ఖాన్, దర్శన్, జగన్ రెడ్డి, రామకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, బైకని శేఖర్, నరేష్ యాదవ్, శ్రీను, వెంకటేష్, రాము, జగన్గ్రామస్థులు పాల్గొన్నారు

# రాబోయే రోజులలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**తొలి అక్షరం/గంగాధర మార్చి 25:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు ఎమ్మార్వో మేడం అంబాటి రజిత ఆధ్వర్యంలో ఇది భారత ఎన్నికల సంఘం (ఈసీఐ ) ఓటర్ల జాబితాను నవీకరించడానికి (అప్డేట్ చేయడానికి) చేపట్టే ఒక ప్రక్రియ. దీని ద్వారా అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం, తప్పులను సరిదిద్దడం, మరియు మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎంపీడీఓ కార్యాల యం సమావేశ మందిరములో బూత్ లెవెల్ అధికారులు మరియు బూత్ లెవెల్ పర్యవేక్షకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమ ములో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ చే ఓటర్ జాబితా సవరణ అంశాలపై శిక్షణను ఇవ్వడం జరిగినది... ఈ కార్యక్రమం లో తహసీల్దార్ అంబాటి రజిత , ఎంపీడీఓ దమ్మని రాము , డీటీ మేడం మరియు తీఆ లు, అల్మట్ మాస్టర్ ట్రేనర్స్ శ్యామ్ కుమార్, అనిల్ రెడ్డి, ఎశ్రీశీ లు, జీపీవోలు పాల్గొన్నారు.


# డిసిసి ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టిఎం హెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



**తొలి అక్షరం/ఖమ్మం,మార్చి 25:** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన నూతనంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్ ను బుధవారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలవాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడుగా ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు పత్తె హమాద్ పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు

# న్యాయపరమైన డిమాండ్ల నెరవేర్చండి

- షాద్‌నగర్ డివిజన్ అధికారికి జేఏసీ వినతి



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 25:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవి ఏ ఈ జేఏసీ ) ఆధ్వర్యంలో ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ధర్నా కార్యక్రమాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి.ఈ నేపథ్యంలో 26-03-2026 తేదీ నుండి దఫాదఫాలుగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల భాగంగా బుధవారం షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని డి ఈ/ఓపి/షాద్ నగర్ అధికారిని(టీవీ ఏ ఈ జె ఏ సి) నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ డివిజన్ మరియు సర్కిల్‌కు చెందిన జేఏసీ నాయకులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. అలాగే, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఆర్టిజన్ కార్మికుడు ధర్నాల్లో పాల్గొనాలని షాద్ నగర్ డివిజన్ జేఏసీ చైర్మన్ కె ఆంజనేయులు , కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.**ప్రధాన డిమాండ్లు** విద్యార్హతలను ఆధారంగా చేసుకుని ఆర్టిజన్లను రెగ్యులర్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలి,ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలి,ఉత్తర డిస్కమ్‌లో పనిచేస్తున్న 1,600 మంది ఆన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలి,2016 డిసెంబర్ 4కు ముందు పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థల్లో విలీనం చేయాలి,పీస్ రేట్ వర్కర్లకు (బిల్ కలెక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సిబ్బంది) జీ ఓ-11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి,2026 పీఆర్సీని తక్షణమే అమలు చేయాలి,ఆర్టిజన్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాలు రానున్న రోజుల్లో మరింత ఉద్ధృతం చేస్తామని జేఏసీ నాయకులు తెలిపారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరి ంచాలని వారు విజ్ఞప్తి చేశారు. డివిజన్ నాయకులు సర్కిల్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం వివాదం

**సర్పంచ్, కార్యదర్శి లేకుండానే ం**
**ఇనాగ్రేషన్‌పై ఆగ్రహం**
**హోదా లేకుండానే కార్యక్రమం..**
**మాజీ ఎంపీటీసీపై విమర్శలు**
**అధికారులను పక్కనబెట్టి ప్రారంభం...**
**వార్డు సభ్యుల మండిపాటు**
**బడుగు వర్గాల నాయకత్వాన్ని**
**తక్కువ చూపా..?**
**వార్డు సభ్యురాలు వనజ కుమార్(బీఎస్పీ షాద్ నగర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి)**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి25:** గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనుల ప్రారంభం వివాదాస్పదంగా మారింది.గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శికి సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడంపై వార్డు సభ్యులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**వివాదం ఎక్కడినుండి మొదలైంది** వెల్ జర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మర్రి శోభశివకుమార్, బైన్ల అలివేలుఅంజయ్యలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి.అయితే, ఈ పనులను అధికారికంగా ప్రారంభించాల్సిన గ్రామ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీటీసీ వాడ్యాల నరసింహారెడ్డి స్వయంగా ప్రారంభించడం వివాదానికి దారితీసింది. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశం జరుగుతుండగానే, ఈ ఇనాగ్రేషన్ నిర్వహించడాన్ని సభ్యులు తీవ్రంగా ఖండించారు. గ్రామ పాలన వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టినట్లుగా ఈ చర్య ఉందని వారు పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఎస్టీ వర్గానికి చెందిన సర్పంచ్‌ను పట్టించుకోకుండా వ్యవహరించడం చిన్నచూపు చూపించినట్టేనని ఆరోపించారు.వార్డు సభ్యుడు వనజ కుమార్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు అధికారం వచ్చినప్పుడు కొంతమంది జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.అధికారిక హోదా లేకున్నా ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి సరైంది కాదని హెచ్చరించారు.మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి ఎమ్మెల్యేతో సాన్నిహిత్యం చూపిస్తూ ప్రతిదాంట్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు.గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్‌కు తగిన గౌరవం ఇవ్వడం లేదని, ఆయన వాగ్దానాలను కూడా పక్కనబెడుతు



న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.తీరు మార్చుకోకపోతే గట్టి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బడుగు బలహీనవర్గాల సర్పంచ్ పై వివక్షత చూపుతే సహించబోమని స్పష్టం చేశారు.ఈ ఘటనతో గ్రామంలో రాజకీయ విమర్శల వర్షం కురిపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గుండెపూడిలో వైభవంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

**- నేటి నుంచే అంకురార్పణ.. 27న సీతారాముల కళ్యాణం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి25:** చారిత్రక నేపథ్యం అద్భుత సూర్యకిరణాల తాకిడితో అలరారుతున్న మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ సమేత సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం శ్రీరామనవమి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.నేటి (మార్చి 25) నుంచి మార్చి 31వ తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. **అపురూప ఆలయ చరిత్ర:** సుమారు 183 ఏళ్ల క్రితం గ్రామ దొర నూకల వెంకటనరసింహారెడ్డి కి శ్రీరామ చంద్రుడు స్వప్నంలో సాక్షాత్కరించి, పశ్చిమ దిక్కున ఉన్న గుట్టలో తన విగ్రహాలు ఉన్నాయని తెలిపినట్లు చరిత్ర చెబుతోంది. స్వామివారి ఆదేశానుసారం అక్కడ లభించిన సీతారామ లక్ష్మణుల మూలవిరాట్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఈ ఆలయాన్ని నిర్మించారు. భద్రాచల క్షేత్రంలో వలెనే ఇక్కడ కూడా అమ్మవారు స్వామివారి తొడపై కూర్చుని ఉండటం ఈ క్షేత్ర ప్రత్యేకత. నాటి నిజాం నవాబు సైతం స్వామివారి మహిమకు ముగ్ధుడై ఆలయానికి భూమిని దానం





చేసినట్లు తెలుస్తోంది. **సూర్యకిరణాల స్పర్శ.. భక్తుల నమ్మకం** దేశంలోనే మరెక్కడా లేని విధంగా, ఈ ఆలయంలో ఉత్తరాయణం (రథసప్తమి), దక్షిణాయనం (దసరా) సమయాల్లో 11 రోజుల పాటు సూర్యకిరణాలు నేరుగా స్వామివారిని తాకడం ఇక్కడి విశిష్టత. సంతానం లేని వారు, వివాహం కాని వారు ఈ స్వామిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. **బ్రహ్మోత్సవాల కార్యక్రమ వివరాలు:** మార్చి 25 (బుధవారం): అంకురార్పణ, విష్వక్సేనారాధన. మార్చి 26 (గురువారం): ధ్వజా రోహణం, రాత్రి 7 గంటలకు 'గరుడముద్ద' ప్రసాద వితరణ (సంతానార్థుల కోసం). మార్చి 27 (శుక్రవారం): ఉదయం 11:55 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం. మార్చి 29 (ఆదివారం): రాత్రి 7 గంటలకు రథసేవ. మార్చి 30 (సోమవారం): వసంతోత్సవం (దోపు సేవ), పూర్ణాహుతి. మార్చి 31 (మంగళవారం): ద్వాదశారాధన, ఏకాంత సేవతో ఉత్సవాల ముగింపు. **భక్తుల విరాళాలు.. ఏర్పాట్లు:** ఉత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నూకల సుధీర్ రెడ్డి, కిషన్ రెడ్డి, కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం సోలార్ ఫెన్సింగ్, ఎల్ఈడీ లైటింగ్, చల్లనినీరు, పానక వితరణ వంటి సౌకర్యాలను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. బురహాన్పురం గ్రామస్థులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్నారు.

**- ఆలయ నిర్వహణాధికారి: సముద్రాల వెంకట లక్ష్మీనరసింహాచార్యులు**
**(9949610432)**

# హెల్మెట్ కేవలం చట్టం కోసం కాదు.. మీ ప్రాణం కోసం: ఎస్సై మాలోతు సురేష్

- రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసుల చర్యలు...



**తొలి అక్షరం/ నర్సింహులపేట మార్చి 25 :** మహబూబాబాద్ జిల్లాలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు కార్యక్రమం ప్రభంజనంలా కొనసాగుతోంది.ఇందులో భాగంగా నర్సింహులపేట మండలం లోనిజయపురం గ్రామంలో స్థానిక ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ నెలకుర్తి రేణుక అశోక్ రెడ్డి వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొని గ్రామ అభివృద్ధి మరియు భద్రత కోసం పలు కీలక తీర్మానాలు చేశారు.గ్రామంలో భద్రతను మరింత బలోపేతం చేయడానికిసీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంరోడ్డు భద్రత, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించడంలియువత మత్తుపదార్థాల బారినలి పడకుండామాదకద్రవ్యాలపై పూర్తిగా నిషేధం విధించడంవంటి ముఖ్యలి నిర్ణయాలు తీసుకున్నారుఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలు కూడా ఇదే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు.గ్రామస్థుల సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, భద్రతతో కూడిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్సై సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బెజ్జంకి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి....



**తొలి అక్షరం/బెజ్జంకి,మార్చి25:** బెజ్జంకి శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ ధర్మకర్తలను కోరారు. ఆలయంలో ప్రతియేటా చైత్ర శుద్ధసప్తమి నుంచి చైత్ర బహుళ సప్తమి వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలన్నారు. ఏకశిలతో నిర్మితమైన ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్త్య ఉందని, కోరికలు తీర్చే ఇలవేల్పుగా భావిస్తూ భక్తులు ఈ జాతరకు కరీంనగర్, సిద్ధిపేట, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచే కాకుండా నాగపూర్, నాందేడ్, గుల్బర్గా, ముంబాయి వంటి దూర ప్రదేశాల నుంచి భారీగా తరలి వస్తుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.విజయవంతంగా జాతర నిర్వహించేందుకు అందరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్ పూజారి,ధర్మకర్తలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. స్వామివారి కళ్యాణం, శకటోత్సవం, రథోత్సవాలకు హాజరు కావల్సిందిగా వారు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఆలయ పూజారి శేష మధుసూదనచారి, ధర్మకర్తలు బెజుగాం ప్రసాద్, గుబిరే చంద్రం, పొట్లపల్లి ప్రభాకర్, బోనాల మల్లేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, పురుమ నారాయణరెడ్డి, ఐలేని మహేందర్ రెడ్డి, బుట్ల చంద్రప్రకాశ్, ఇస్కిల్లా ఐలయ్య, బోనగిరి శ్రీనివాస్, కొండ్ల ప్రకాష్, జంగిటి శంకర్, దొమ్మాటి శ్రీహరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆశ బర్త్‌డే వేడుకలు ఘనంగా నేపాల్ అతిథుల సమక్షంలో సందడి



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 25:** తొలి అక్షరం రిపోర్టర్ తాడూరి సంపత్ కూతురు ఆశ 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక సందర్భానికి నేపాల్ నుండి విచ్చేసిన అతిథులు హాజరై వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య ఆశ కేక్ కట్ చేసి అందరి ఆశీస్సులు అందుకుంది. అతిథుల సందడి, శుభాకాంక్షల మధ్య వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ వేడుకలు ఆనందభరిత వాతావరణంలో అందరినీ ఆకట్టుకున్నాయి.



# అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టిన బ్యూటీ

టీమ్ ఇండియా స్టార్ ఆల్-రౌండర్ హార్దిక్ పాండ్యా సోదరుడు, ఆర్‌సీబీ స్టార్ ఆటగాడు క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా (మార్చి 24) పలువురు క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. అయితే బర్త్‌డే రోజు సొంత తమ్ముడి వల్లే క్రునాల్ కలత చెందాడని అంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే పాండ్యా బ్రదర్స్ తమ జట్లతో కలిసి ప్రాక్టీస్ మొదలెట్టేశారు. అయితే క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా తమ్ముడు హార్దిక్ పాండ్యా శుభాకాంక్షలు తెలపకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వారిద్దరి మధ్య మనస్ఫర్థలు వచ్చాయని చర్చ జరుగుతోంది.క్రునాల్ పాండ్యా పుట్టినరోజున, అతని భార్య పంఖురి శర్మ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. "నీ మనసు, నీ ప్రేమ, అన్నీ నాకు తెలుసు. ఆ విషయాన్ని నీకు గుర్తు చేయాలను కుంటున్నాను. నువ్వు చాలా అందమైన జీవితాన్ని గడిపావు. కుటుంబం, క్రికెట్‌తో సహా ప్రతీదాన్నీ నువ్వు ప్రశాంతంగా, ధైర్యంగా నిర్వహిస్తావు," అని పంఖురి శర్మ పోస్ట్ చేసింది. భార్య పంఖురి శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్ట్‌కు భర్త కృనాల్ పాండ్యా కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ క్రమంలో కృనాల్ పాండ్యా సోదరుడు హార్దిక్ పాండ్యా అసలు ఎక్కడున్నాడనే ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే ప్రతి ఏటా కృనాల్ పాండ్యా పుట్టినరోజున అందరూ సంతోషంగా కలిసి ఉంటారు. కానీ ఈసారి హార్దిక్ పాండ్యా కనీసం విషెస్ చెప్పలేదని ఫ్యాన్స్ అంటున్నారు. హార్దిక్ పాండ్యా వదిన పంఖురి శర్మ పోస్ట్ చేసిన ఫోటో తర్వాత, 'హార్దిక్ పాండ్యా ఎక్కడ', 'అతను క్రునాల్ పాండ్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎందుకు చెప్పలేదు' వంటి ప్రశ్నలను అభిమానులు అడుగుతున్నారు. ఈలోగా, హార్దిక్ పాండ్యా సోషల్ మీడియా ఖాతాలను కూడా పరిశీలించగా, అతను క్రునాల్ పాండ్యాకు ఒక్క శుభాకాంక్షలు కూడా చెప్పలేదని స్పష్టమవుతోంది. ఒకప్పుడు వాళ్లిద్దరూ తమ పుట్టినరోజులను కలిసి జరుపుకునేవారు. చాలా కార్యక్రమాలలో ఇద్దరూ కలిసే కనిపించేవారు. కానీ హార్దిక్ జీవితంలోకి మహికా శర్మ వచ్చినప్పటి నుండి, ఆ ఇద్దరు సోదరుల మధ్య మనస్పర్థలు వచ్చాయని వదంతులు వస్తున్నాయి. పాండ్యా సోదరుల మధ్య పెద్ద గొడవ జరిగిందని సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. కానీ ఈ గొడవకు ఖచ్చితమైన కారణం తెలియరాలేదు.



# ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతా..

**• టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్ డౌన్ కొనసాగుతున్న వేళ క్రికెట్ ప్రపంచంలో అభిమానులును ఓ ప్రశ్న వెంటాడుతోంది. అదే 'ఎంఎస్ ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజనా' అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోంది. 44 ఏళ్ల వయస్సులో తన 19వ ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై గత కొన్నాళ్లుగా ఊహాగానాలు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ విషయంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ధోనీ భవిష్యత్తు గురించి మీడియా ప్రతినిధులు సౌరవ్ గంగూలీని ప్రశ్నించగా.. ఆయన చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. "ధోనీ ఏం చేయాలో నేను ధోనీకే చెబుతాను కానీ మీడియాకు కాదు' అంటూ గంగూలీ స్పష్టం చేశారు. దీనిపై తానే స్వయంగా ఎంఎస్ ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతానని దాదా సంకేతాలిచ్చాడు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్లాన్ పై గంగూలీకి ముందే తెలుసా.. అనే చర్చ మొదలైంది.ప్రముఖ వ్యాఖ్యాత ఆకాష్ చోప్రా మాత్రం ఈ సీజనే ధోనీకి ఆఖరిదని బలంగా నమ్ముతున్నాడు. దీనికి ప్రధాన కారణం సంజూ శాంసన్ సీఎస్కేలోకి రావడం. సీఎస్కే రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చి రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

సంజూ శాంసన్ ఇప్పుడు ధోనీ వారసుడిగా సిద్ధంగా ఉన్నాడని.. వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా సంజూనే తీసుకునే అవకాశం ఉందని ఆకాష్ చోప్రా విశ్లేషించాడు. ఎంఎస్ ధోనీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్ గా మాత్రమే కనిపిస్తే.. ఇదే ఆయనకు వీడ్కోలు పలకడానికి సరైన సమయమని ఆకాష్ చోప్రా పేర్కొన్నాడు.ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి స్థాయిలో రుతురాజ్ గైక్వాడ్ టీంగా మారిపోయింది. జట్టు యాజమాన్యం కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మాత్రే, ప్రశాంత్ వీర్ వంటి యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఇటీవల జరిగిన 'ROAR 26' ఈవెంట్‌లో ధోనీ స్వయంగా సంజు శాంసన్, శివమ్ దూబేలను గౌరవించడం చూస్తుంటే.. నాయకత్వ బాధ్యతలను తన వారసులకు అప్పగించే ప్రక్రియ మొదలైందని స్పష్టమవుతోంది. ఎంఎస్ ధోనీ ఈ సీజన్ లో మెంటర్-కమ్-ప్లేయర్ పాత్రలో కనిపిస్తారా లేదా తనదైన శైలిలో హెలికాప్టర్ షాట్లతో కెరీర్‌ను ఘనంగా ముగిస్తారా అనేది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్..

**- ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై ఘన విజయం**



సొంత గడ్డపై న్యూజిలాండ్ జట్టుకు పరాభవం ఎదురైంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 33 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టుపై గెలుపొందింది. తద్వారా టీ20 సిరీస్‌ను 3-2తో గెలుపొందింది.ఐదో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్‌హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ టీమ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24), డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్‌లు తలా రెండు వికెట్లు సాధించారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

# ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా ఆర్యమన్ బిర్లా



ఐపీఎల్ చరిత్రలోనే ఓ సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన ఆర్సీబీ యాజమాన్యం మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్లు(రూ.16 వేల కోట్లకు పైగా) భారీ మొత్తాన్ని వెచ్చించి ఈ జట్టును కొనుగోలు చేసింది. బ్రిటన్‌కు చెందిన డయాజియో అనుబంధ సంస్థ 'యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్' నుంచి ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లపై పూర్తి 100 శాతం వాటాను ఈ కన్సార్టియం సొంతం చేసుకుంది. ఈ భారీ ఒప్పందంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.ఈ కీలక మార్పు తర్వాత ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమారుడు ఆర్యమన్ బిర్లా(28) ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్యమన్ బిర్లా కేవలం వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. ఆయనకు క్రికెట్‌తో అనుబంధం ఉంది. మధ్యప్రదేశ్ తరపున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం ఆర్యమన్ బిర్లాకు ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో బెంగాల్ జట్టుపై సెంచరీ సాధించిన రికార్డు కూడా ఆయన పేరిట నమోదైంది. ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి గతంలో ఆయన డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం విశేషం.ఆర్యమన్ బిర్లా ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 2018 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆయనను రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సమయంలో ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. 2020లో తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తనను తాను అర్థం చేసుకోవడానికి ఆ విరామం తీసుకున్న ఆర్యమన్ బిర్లా.. ఇప్పుడు తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తూనే.. ఏకంగా ఓ ఐపీఎల్ జట్టుకే అధిపతిగా తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ కొనుగోలులో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్ 'బోల్డ్ వెంచర్స్', బ్లాక్‌స్టోన్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ భాగస్వాములుగా ఉన్నాయి. క్రీడలు, మీడియా, వ్యాపార రంగాలలో ఉన్న అనుభవాన్ని రంగరించి ఆర్సీబీని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టాలని వీరు భావిస్తున్నారు. ఆర్సీబీ ఎదుగుదలలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆర్యమన్ బిర్లా పేర్కొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్ వాటా దక్కించుకున్న షేన్ వార్న్



రాజస్థాన్ రాయల్స్ విక్రయంతో ఆస్ట్రేలియా దిగ్గజం, దివంగత క్రికెటర్ షేన్ వార్న్ కుటుంబానికి భారీ జాక్‌పాట్ తగిలింది. ఫ్రాంచైజీ విక్రయించగా వచ్చిన మొత్తంలో వార్న్ ఫ్యామిలీకి 3 శాతం వాటా దక్కనుంది. దీంతో అతడి కుటుంబానికి రూ.400ం కోట్లు దక్కనున్నాయి. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌కుగానూ రాజస్థాన్ రాయల్స్ షేన్ వార్న్‌ను దక్కించుకుంది. అతడు 2008-2011 మధ్య కాలంలో నాలుగు సీజన్లపాటు రాజస్థాన్‌కు ఆడాడు. ఈ సమయంలో వార్న్ మొత్తం రూ.9.35 కోట్ల శాలరీ అందుకున్నాడు. అయితే శాలరీతోపాటు రాజస్థాన్‌కు ఆడినన్ని రోజులు ఫ్రాంచైజీ నుంచి ఏటా 0.75 శాతం వాటా దక్కించుకున్నాడు. అలా ఆర్ఆర్ తరపున నాలుగు సీజన్లు ఆడిన వార్న్‌కు మొత్తం 3 శాతం వాటా దక్కింది. గత 18ఏళ్లుగా వాటా అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజాగా రాజస్థాన్ ఫ్రాంచైజీని విక్రయించారు. ఈ మొత్తం ఫ్రాంచైజీని అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సొమానీకు చెందిన కన్సార్షియం రూ.15,300 కోట్ల ధరకు ఈ ఫ్రాంఛైజీని దక్కించుకుంది. దీంతో ఈ 3 శాతం వాటా విలువ కూడా అమాంతం పెరిగింది. అందులో సుమారు రూ.460 కోట్ల దాకా వార్న్ కుటుంబానికి అందుతాయని ప్రచారం సాగుతోంది. అయితే రాజస్థాన్ విక్రయం డీల్‌కు బీసీసీఐ ఆమోదం తెలుపాల్సి ఉంది.ఐపీఎల్ టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా వార్న్ పేరిట అరుదైన రికార్డు ఉంది. తొలి సీజన్ (2008)లోనే రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతడు జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఫైనల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాజస్థాన్ విజయం సాధించింది. ఆ సీజన్‌లో అతడు 15 మ్యాచ్‌ల్లో 19 వికెట్లతో రాణించాడు. ఆ తర్వాత మూడు సీజన్లపాటు ఐపీఎల్ ఆడాడు. 2011 తర్వాత ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఓవరాల్‌గా వార్న్ ఐపీఎల్‌లో 54 మ్యాచ్‌ల్లో 57 వికెట్లు పడగొట్టాడు.వార్న్‌కు ముగ్గురు పిల్లలున్నారు. ఒకవేళ రాజస్థాన్ నుంచి ఈ షేర్ దక్కితే అది తమ పిల్లలకు చేరే అవకాశం ఉంది. వార్న్ తన భార్య సిమోన్ కల్లహన్‌కు 2005లో విడాకులు ఇచ్చాడు. దీంతో వాళ్ల 10ఏళ్ల వివాహ బంధానికి తెరపడింది. ఇక 52ఏళ్ల వయసులో వార్న్ 2022 మార్చి 04న గుండెపోటుతో మరణించాడు.

# ఐపీఎల్ నుంచి బెన్ డకెట్ అవుట్: ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్..

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంతో టోర్నమెంట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో బెన్ డకెట్ ఐపీఎల్ కెరీర్ ప్రమాదంలో పడింది.ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల భారీ ధరకు బెన్ డకెట్‌ను కొనుగోలు చేసింది. టాపార్డర్‌లో జట్టుకు బలాన్నిస్తాడని భావించిన నేపథ్యంలో బెన్ డకెట్ అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ సీజన్ కోసం డకెట్ తనను తాను శారీరకంగా, మానసికంగా సిద్ధం చేసుకోవాలని.. అందుకే ఈ సీజన్ ఆడటం లేదని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు.బీసీసీఐ గతేడాది ప్రవేశపెట్టిన కఠిన నిబంధనల ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ఏ విదేశీ ఆటగాడైనా, సరైన వైద్య కారణాలు లేకుండా టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకుంటే వారిపై రెండేళ్ల పాటు నిషేధం విధిస్తారు.

ఈ నిబంధన అమలైతే బెన్ డకెట్ ఐపీఎల్ 2026తో పాటు 2027, 2028 వేలంలో కూడా పాల్గొనే అవకాశం ఉండదు. బెన్ డకెట్ నేరుగా 2029 ఐపీఎల్ సీజన్‌లోనే మళ్లీ ఎంట్రీ ఇవ్వగలడు. గతంలో హ్యారీ బ్రూక్ కూడా ఇలాంటి చర్యలనే ఎదుర్కోవడం గమనార్హం.తన నిర్ణయంపై స్పందిస్తూ బెన్ డకెట్ భావోద్వేగపూరిత పోస్ట్ చేశాడు. "ఇది చాలా కఠినమైన నిర్ణయం. ఇంగ్లండ్ తరపున ఆడటమే నా మొదట



ప్రాధాన్యత. అంతర్జాతీయ సీజన్ కంటే ముందు నేను శారీరకంగా, మానసిక దృఢంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఢిల్లీ ఫ్రాంచైజీకి, అభిమానులకు కలిగిన ఇబ్బందికి క్షమాపణలు కోరుతున్నాను." అని బెన్ డకెట్ పేర్కొన్నాడు.

## జూనియర్ ఎన్టీఆర్ కోసం మొదట 'లవ్ స్టోరీ'..

### కొడాలి నాని ఎంట్రీతో మారిన కథ



టాలీవుడ్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ అంటేనే హై-వోల్టేజ్ యాక్షన్ సీన్లు, పవర్ ఫుల్ డైలాగులు గుర్తొస్తాయి. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'ఆది' సినిమా వెనుక ఉన్న ఒక కథ గురించి ఆయన తాజాగా వివరించారు. వినాయక్ తన కెరీర్ ఆరంభంలో తారక్ కోసం ఒక క్యూట్ లవ్ స్టోరీని సిద్ధం చేశారట. అప్పట్లో తారక్ ఇమేజ్‌ను బట్టి ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ తీస్తే బాగుంటుందని ఆయన భావించారట.వినాయక్ తారక్‌కు కథ చెబుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొడాలి నాని జోక్యం చేసుకుని.. "మా హీరోతో లవ్ స్టోరీ వద్దు. మాస్ జనాన్ని ఊపేసే ఒక పక్కా కమర్షియల్ సినిమా తీయండి" అని సూచించారట. ఆ మాట వినాయక్ ఆలోచనా దృక్పథాన్ని మార్చేసింది. వెంటనే లవ్ స్టోరీని పక్కన పెట్టి, రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో 'ఆది' కథను సిద్ధం చేశారట.'ఆది' సినిమాతోనే తారక్ ఒక కంప్లీట్ మాస్ హీరోగా ఎదిగారు. 'అమ్మ తోడు.. అడ్డంగా నరికేస్తా' అనే డైలాగ్ అప్పట్లో ఒక ఊపు ఊపింది. 2002లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా, వినాయక్ ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టింది.

# సీనియర్ హీరోల యంగ్ స్ట్రాటజీ!



టాలీవుడ్ లో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలు కేవలం అనుభవజ్ఞులైన దర్శకులతోనే పనిచేయడానికి మొగ్గు చూపేవారు. కానీ మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవడానికి సీనియర్ స్టార్లు యంగ్ డైరెక్టర్ల వైపు చూస్తున్నారు. ఈ యంగ్ స్ట్రాటజీ టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులకు పునాది వేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు చిత్రంతో 400 కోట్ల వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు.తాజాగా చిరంజీవి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కల్ట్ చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు. దర్శకుడిగా శ్రీకాంత్ కు ఇది మూడవ చిత్రం మాత్రమే. అయినా అన్నయ్య ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తన మార్క్ హిట్ ఇస్తాడు? అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పించడం అన్నది మరో ఎత్తు. ఈ ఛాన్స్ తో చిరంజీవి కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో మరో సినిమా చేస్తున్నారని క్లారిటీ వచ్చేసింది. అలాగే నటసింహ నందమూరి బాలకృష్ణ కూడా పంథా మార్చుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న బాలయ్య తన 112వ సినిమా కోసం సరిపోదా శనివారం ఫేమ్ వివేక్ ఆత్రేయకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. క్లాస్ కథలు రాసే వివేక్ ఆత్రేయ బాలయ్య కోసం ఓ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్ 2027 సమ్మర్ కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు వివేక్ ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లే తోడైతే బాక్సాఫీస్ వద్ద జాతరే. అక్కినేని నాగార్జున తొలి నుంచి కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. తాజాగా తన ప్రతిష్టాత్మక 100వ సినిమా బాధ్యతలను కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కార్తీక్ తంగవేలుకు అప్పగించిన సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ కి పెద్దగా అనుభవం లేదు. తొలి సినిమా కూడా భారీ విజయం సాధించింది లేదు.కానీ నాగ్, కార్తీక్ కథను, మేకింగ్ ను నమ్మి ముందుకెళ్తున్నారు. ల్యాండ్ మార్క్ చిత్రాన్నే కార్తీక్ చేతుల్లో పెట్టారంటే యంగ్ మేకర్ ని కింగ్ ఎంతగా నమ్ముతున్నారు? అన్నది అర్దం పడుతుంది. నాగ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే చిత్రమవుతుందని అభిమానులంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్టరీ వెంకటేష్ కూడా ఈ యంగ్ డైరెక్టర్ల రేసులో వెనుకబడలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం పూర్తి చేసిన వెంటనే తన ఫేవరెట్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. దగుబాటి - నందమూరి హీరోలను ఒకే తెరపై చూపించడం అనీల్ కు ఇదే తొలిసారి. 2027 సంక్రాంతికి ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నారు. మొత్తానికి టాలీవుడ్ సీనియర్ హీరోలు తమ అనుభవాన్ని యంగ్ డైరెక్టర్ల కొత్త ఆలోచనలతో జోడించి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ మార్పు కేవలం వసూళ్లకే కాకుండా తెలుగు సినిమా పరిధిని పెంచడానికి కూడా దోహదపడుతోంది.

## దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించిన శృతి హాసన్

వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు.తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను 'సోంబి' అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి 'సోంబి' అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు 'సోంబి' అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం 'కమల్ హాసన్ కూతురు' అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు.చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.





## రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి : పవన్ కళ్యాణ్



'పెద్ది' సినిమా షూటింగ్ సమయంలో ప్రముఖ నటుడు రామ్‌చరణ్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్ గాయపడ్డారని తెలిసిందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు జనసేన పార్టీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది.రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు భావిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్‌కు స్వల్పగాయమైంది. ఆయన కంటి సమీపంలో చిన్న గాయం అయినట్లు తెలుస్తోంది. చిన్న గాయమేనని, కొన్నిరోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని తెలుస్తోంది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం.. అక్షయ్ కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా'లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు.గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20-30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న 'భూత్ బంగ్లా'లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో 'భూత్ బంగ్లా' చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భూల్ భులైయా' తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## హైదరాబాద్‌లో వెలసిన 'వారణాసి'..



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న ప్రతిష్మాత్మక చిత్రం 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఒక భారీ సెట్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలోని గంగా నది తీరాన్ని, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా ఈ సెట్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో ఒక కీలకమైన సన్నివేశాన్ని వారణాసి నేపథ్యంలో చిత్రీకరించేందుకు రాజమౌళి ఈ ఏర్పాట్లు చేస్తున్నారని సినీ వర్గాల సమాచారం. తన సినిమాలలో లొకేషన్లకు, సెట్టింగులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే రాజమౌళి, ఈసారి కూడా తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రపంచ యాత్ర (గ్లోబ్ ట్రాటింగ్) నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథ అయినప్పటికీ, అందులో భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా వారణాసిని జోడించడం విశేషం.ఈ సినిమాలో మహేశ్ బాబు ఒక సాహసికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన ఇప్పటికే పొడవాటి జుట్టు, గడ్డంతో సరికొత్త మేకోవర్‌లో సిద్ధమయ్యారు. ఆయన న్యూ లుక్ ఫోటోలు కూడా గతంలో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం తన పాత్రకు అవసరమైన ఫిజిక్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.